విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, సెప్టెంబర్ 2023

ఏఐటియుసి శిక్షణా సమ్మేళనాలను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి...

సమావేశంలో మాట్లాడుతున్న రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఉద్యోగ,కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ అధ్యక్షతన నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పాలక ప్రభుత్వాలు వారి సంక్షేమం మరిచారని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులు,కార్మికులకు ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చిన పాపానపోలేదని మండిపడ్డారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోగా కనీస వేతనాలు సైతం ఇవ్వడం లేదని ఏకరువు పెట్టారు.ఉద్యోగులకు 11వ పీఆర్‌సీలో అన్యాయం చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వేసిన 12 వ పిఆర్సి కమిటీ కాలయాపన చేయకుండా ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించకుండా వారితో 10 గంటలకు పైగా పనిచేయించడం సరి కాదన్నారు. వీరికి సంక్షేమ పథకాలు సైతం ఇవ్వడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం లెక్కలు చెపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి దగ్గరగానైనా వేతనాలు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకునే నాధుడేలేదని ఆటో,హమాలీ,వీధి విక్రయదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను, కార్మికులను దగాచేస్తోందని వారి సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఈ నెల 15,16,17 తేదీలల్లో జరిగే శిక్షణా తరగతుల్లో చర్చించి భవిషత్ కార్యాచరణ రూపొంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణుడు,జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు,రాజు నాయకులు నాగవేణి, శ్రీనివాసులు, నారాయణ, అక్బర్, వేణు, శివకృష్ణ, భాషా, పుష్పరాజ్,తదితరులు పాల్గొన్నారు.

బడి బస్సులు సమయ పాలన పాటించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమంతురాయుడు

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: విద్యార్థిని విద్యార్థులకు బడి బస్సులు వేళకు నడపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు రాయుడు పేర్కొన్నారు. మంగళ వారం ఆర్ఎంకు వినతిపత్రం అందజేసి వారు మాట్లా డుతూ కొంతకాలంగా కళ్యాణదుర్గం డిపోలో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ బస్సులను సమయపాలన పాటించట్లేదని, కొందరికి మండలం బండమీదిపల్లి ఎజవల్లి మలయనూరు వడ్డీ పాలెం తదితర గ్రామాలకు ఒక్క బస్సు కూడా పంపియకుండా స్థానిక డిఎం విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు తీర్చకపోతే లాభం రోజుల్లో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు సిద్దు కార్యదర్శి సభ్యుడు నోవా శ్రీనివాసులు శివ, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు 12 వారాల్లోపు రిజిస్టర్ చేసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.బి. దేవి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 5 మాతృ మరణం మరియు 6 శిశుమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహిం చడం జరిగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలన్నారు. ఒక ఆసుపత్రిలో ఎక్కడైనా మాతృ మరణం కానీ శిశు మరణం కానీ జరిగి నప్పుడు కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్య సేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రతి వైద్య సిబ్బంది విధిగా ప్రభుత్వం ఇచ్చి న తల్లీబిడ్డ ఆరోగ్య సమాచార పుస్తకాన్ని చదవాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ రక్తహీనత ఉన్నా.. గుండె సంబంధిత సమస్యలు ఉన్నా.. తక్కువ ఎత్తు, కాన్పుకు.. కాన్పుకు ఎక్కువ సమయం వున్నా, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయిన, హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ప్రతి గర్భిణీ సంబంధీకులతో మాట్లాడి బర్త్‌ప్లాన్ చేయాలనీ, ఊహించిన ప్రసవ తేదీకి మూడు రోజుల ముందే ఆసుపత్రి లో చేర్పించాలన్నారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టరు పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పార్వతి, భాస్కర్‌నాయక్, సురేఖ, లక్ష్మన్న,హేమలత పాల్గొన్నారు.

భూముల రిజిస్ట్రేషన్ పత్రాలు రైతులకు ఇవ్వాలని సిపిఐ వినతి

విశాలాంధ్ర-పుట్లూరు: అరకటివేముల గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు ఇచ్చిన భూముల రిజిస్ట్రేషన్ పత్రాలు రైతులకు ఇవ్వాలని సిపిఐ అధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ పుట్లూరు మండలంలో ని అరకటవేముల గ్రామంలో భూమిలేని దళిత నిరుపేదలకు 1999 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూములు ఉన్న రైతుల నుంచి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు జరిపి భూమిలేని దళిత రైతులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాలు చొప్పున 61 మందికి ప్రభుత్వం భూములు ఇచ్చినదని, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు రిజిస్ట్రేషన్ పత్రాలు రైతులకు ఇవ్వలేదని, భూపత్రాల కోసం రైతులు అనేకసార్లు ఎస్సీ కార్పొరేషన్ వద్దకు రైతులు తిరిగారని అయినా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు భూపత్రాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కావున ఎస్సీ కార్పొరేషన్ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలను వెంటనే రైతులకు అందివ్వాలని కోరారు. అలాగే భూములకు పోవు దారిలో జాజికొండ వాగు ఉన్నదని, చిన్నపాటి వర్షం వచ్చినా వర్షపు నీటిలో దాటుకొని తోటల వద్దకు పోవాలంటే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

కావున జాజికొండ వాగుకు వంతెన(బ్రిడ్జి)ఏర్పాటు చేయాలని రైతుల తరపున భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద కొండయ్య, దేవరాజు, వెంకటనారాయణ, గుర్రప్ప, బాల లక్ష్మన్న, చిన్న కొండయ్య, శివ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టులో కక్ష సాధింపు లేదు

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, ఆపై రిమాండ్ విషయం చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లుగా ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్య ఏమి లేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.మంగళవారం వజ్రకరూరులో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సైకో సీఎం అని లోకేష్ అనడాన్ని ఆయన తప్పు పట్టారు. పేదల సంక్షేమం కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి ఇలా మాట్లాడడం సరికాదన్నారు. పేదలకు తాము చేస్తున్న మంచిని జీర్ణించుకోలేక తెలుగుదేశం పార్టీ, నారా లోకేష్ నిత్యం అభాండాలు వేస్తూ.. కట్టు కథలు ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మండ పడ్డారు. పార్టీలు,కుల, మతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవినీతి అనేది ఎక్కడా లేకుండా సంక్షేమం అందించేందుకు మానవతా దృక్పథంతో, పారదర్శకంగా పని చేస్తున్న జగన్మోహన్ రెడ్డి గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. ఇన్ని మాటలు మాట్లాడుతున్న టీడీపీ చంద్రబాబును అరెస్ట్ సమయంలో అసలు వాస్తవాన్ని గ్రహించలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.స్కిల్ స్కామ్‌లో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని టీడీపీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తే ఆ పార్టీ నేతలే పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్లా బంద్ విఫలం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. 14 ఏళ్ల సీఎంగా పని చేసిన వ్యక్తిని సాక్ష్యాలు లేకుండా సీఐడీ అరెస్టు చేస్తుందా అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న సాక్ష్యాలు ఉండబట్టే సీఐడీ ఆయన్ను అరెస్టు చేసిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. వజ్రకరూరుకు చెందిన శివప్రసాద్ రెడ్డికి రూ.4 లక్షలు, కమలపాడు గ్రామానికి చెందిన తిరకమ్మకు మంజూరైన రూ. 35 వేలు చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా చెక్కును పొందిన లబ్ధిదారులు సీఎం జగన్మోహన్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.వజ్రకరూరులో పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు అవకాశం...

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలో ఇప్పటి వరకు వై.యస్.ఆర్. రైతు భరోసా నగదు పడని రైతులు మరియు క్రొత్తగా పాసు పుస్తకాలు చేయిం చుకున్న రైతన్నలు,తమ పట్టా దారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబరుతో ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి రిజిష్టర్ చేయించుకోవలసి నదిగా మండల వ్యవసాయ అధికారి వెంకటరమనాచారి తెలిపారు.

14 నుంచి ఏపీ స్కూల్ గేమ్స్ పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గస్థాయి ఏపీ స్కూల్ గేమ్స్ పోటీలను ఈనెల 14,15,16వ తేదీలలో ఉరవకొండ ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏపీ స్కూల్ గేమ్స్ క్రీడలలో అండర్ 14,అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు పోటీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం బాలికలకు, శుక్రవారం బాలురకు,శనివారం అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొంటున్న పాఠశాలలకు సంబంధించిన మండల కోఆర్డినేటర్లు క్రీడాకారుల యొక్క ఎంట్రీ ఫారంతో పాటు ఎలిజిబిలిటీ ఫారం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్కేప్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న,వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మద్యం తాగవద్దని భార్య మందలించడం తో భర్త ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని బొలనగుడ్డం గ్రామంలో చోటు చేసుకుంది. బొమ్మనహాల్ ఎస్‌హెచ్ఓ హనుమంత నాయక్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గిరిధర్ బాబు (31) మద్యానికి బానిసయ్యాడు. దీనిపై భార్య మందలించి ఈనెల 9వ తేదీన గొడవ పడి పుట్టింటికి వెళ్ళిపోయింది. మనస్థాపానికి గురైన గిధర్ బాబు ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి కిందకు దింపారు. దీంతో అప్పటికే బాగుండడంతో అందరూ పిలుచుకున్నారు. రాత్రి సమయంలో గొంతు వాపు రావడంతో ఉదయమే బళ్ళారి విమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. భార్య అనుష తోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. భార్య అనుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు.

రాష్ట్ర సబ్ జూనియర్ అండర్ 13 బాలికల జట్టుకు శిల్పా ఎంపిక

విశాలాంధ్ర-బత్తలపల్లి: రాష్ట్ర సబ్ జూనియర్స్ అండర్ 13 బాలికల జట్టుకు బత్తలపల్లి బాలికొన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువు తున్న శిల్పా సుబ్రహ్మణ్యేశ్వరి ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తరపున కెప్టెన్‌గా వ్యవహరించి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో జిల్లా జట్టును మూడో స్థానంలో నిలిపింది. ఈనెల 15 నుంచి 29 వరకు నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు బెల్గాం కర్ణాటక రాష్ట్రంలో ఎంపికైన క్రీడాకారులతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూని యర్స్ జట్టులో పాల్గొని తన ప్రతిభ కనబరిచి. రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించుకోవడం తను రాష్ట్ర జట్టుకు ఎంపికై తన కలను సహకారం చేసుకుందని శిక్షకుడు దుర్గ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించుకోవడంలో మిగిలిన పిల్లలకు ఆదర్శంగా నిలుస్తుందని తల్లిదండ్రులకు గర్వించదగ్గ అమ్మాయిని శిక్షకుడు కొనియాడాడు.

గడపగడపకు సంక్షేమం.. వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి ఇంటి తలుపు తట్టి కష్టాలను తెలుసుకుంటాం..
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ..
- అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

గడపగడపకు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్, వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని ఎర్రగుంటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి తలుపు తట్టి వారికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరిస్తూ ప్రతి అవ్వకు ప్రతి అక్కకు, చెల్లెమ్మలకు ఉన్న కష్టాలను తెలుసుకున్నారు. ఎవరికైనా ప్రభుత్వం ద్వారా రావలసిన సంక్షేమ పథకాలు రాకపోతే వాటి వివరాలు సేకరించి వెంటనే వాటిని వారికి అందజేయాలని, అధికారులకు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రభుత్వ విప్‌ని గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మనోధైర్యం ప్రసాదించాలి

ఆంజనేయ స్వామికి టీడీపీ నాయకుల పూజలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేశారని ఖండిస్తూ నారా చంద్ర బాబు నాయుడు మంచి ఆరోగ్యంగా ఉంటూ ఆయనకు మనోధైర్యం ఇవ్వాలని దేవుణ్ణి వేడుకుంటూ చిలమత్తూరు మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శ్రీ ఊరు వాకిలి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి101 టెంకాయలు కొట్టారు ఈ సందర్భంగా వేదమంత్రాలతో స్వామివారికి చంద్రబాబు నాయుడు పేరు మీద అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు గావించి ఆలయం ఆరబయట టెంకాయలు కొట్టి తమ అభిమా నాన్ని చాటుకున్నారు, దేవదేవుని ఆశీర్వాద దీవెనలు, ప్రజల ప్రేమాభిమానాలతో త్వరగా ప్రజల్లోకి వచ్చి వైసిపి ప్రభుత్వ రాక్షస పాలన పై పోరాడి ప్రజల పక్షాన నిలబడాలని వారు దేవుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సానుభూతిపరులకు ఎల్లవేళలా అండగా.. టిడిపి

-నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుం దని నియోజకవర్గం ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు భరోసా కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దినాసపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును జీర్ణించుకోలేక బోయ తలారి శ్రీరాములు గుండెపోటుతో మృతి చెందిన ఘటన తెలుసుకున్న ఉమా కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రన్న స్ఫూర్తితో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని రాబోయేది తెలుగుదేశం పార్టీ నే మరో కార్యకర్త అధైర్య పడకుండా ఉండాలని భరోసా కల్పించారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని పార్టీ న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.

100 శాతం పునఃపరిశీలన పూర్తి చేశాం

- ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాం - కలెక్టర్ ఎం.గౌతమి

వీసీకి హాజరైన కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్,

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024, హౌస్ టు హౌస్ వెరిఫికేషన్, మరణాలు / నకిలీ ఎంట్రీలపై ఫిర్యాదులు, ఎపిక్స్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.లి లిఅనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్‌ఓ గాయత్రీ దేవి, ఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఇంటింటి పరిశీలన మరియు పునఃపరిశీలనను ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించి 100 శాతం పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు మధుసూదన్, నిశాంత్ రెడ్డి, రవీంద్ర, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఈఆర్ఓ వెంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఎన్నికలు విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఈడిటి దివాకర్ బాబు, ఎన్నికల డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

- నెల రోజులు పాటు వైద్యసేవలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై కసరత్తు ఈనెల 30వ తేదీ నుండి నెల రోజులు పాటు జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ .బి .దేవి మరియు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి సంయుక్తంగా ప్రోగ్రామ్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 51 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అదేవిధంగా 25 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేంద్రంగా చేసుకొని వైయస్సార్ క్లినిక్స్ నందు డాక్టర్స్ టీమ్ చేత వైద్య పరీక్షలు మరియు చికిత్సలు అందించడం జరుగుతుందని డిఎంహెచ్వో ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎంలు ఇంటింటి సర్వేలో ప్రజలను స్క్రీనింగ్ చేసి సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఈ హెల్త్ క్యాంప్స్ నందు డాక్టర్ల చేత ఉచిత వైద్యం తో పాటు మందులు అందిస్తారని తెలిపారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్నవారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తారు అని తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాట్లకు 15 రోజులు ముందుగానే పట్టణ మరియు గ్రామాలలో ఫీల్డ్ సిబ్బంది చేత క్యాంపెనింగ్ నిర్వహిస్తారని తెలిపారు. సిహెచ్వోలు ,ఏ యస్ ,యం .లు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహణ కోసం పథకం రచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.సుజాత ,చెన్నకేశవులు ,కిరణ్ కుమార్ రెడ్డి , నారాయణస్వామి , మనోజ్ , మహేంద్ర నాథ్ , ఓబులు ,ఉమాపతి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనేచంద్రబాబుపై అక్రమ కేసులు

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర -శింగనమల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసు నీచమైన చర్యని భవిష్యత్ కార్యాచరణ కొరకు అనంతపురంలో శింగనమల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైసిపి ప్రభుత్వం చంద్రబాబు పై అక్రమ కేసులుబనాయించారని, ఇదికుట్రలో భాగమేనని 14 సంవత్సరాలు మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అవినీతి మరకంటించాలని, వైఎస్సార్సీపీ ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేయడం బాధాకరమని, రాష్ట్రంలో జరిగేపరిణామాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టిడిపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ కేంద్రాల్లో మరియు మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేసి వైసీపీ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కి రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆదినారాయణ, బోయ సుధాకర్, బండి పరశురాం, ప్రసాద్ నాయక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, సెప్టెంబర్ 2023

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు పటిష్ట చర్యలు

.. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవవరణకు సంబంధించి ఇప్పటి వరకు అందిన క్లైమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిశీలనను పక్కుందీగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి స్పెషల్ సమ్మర్ రివిజన్ - 20 24, హౌస్ టు హౌస్ వెరిఫికేషన్, నకలీ ఓటర్ల నమోదు, మరణాలు, ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా పాల్గొన కలెక్టర్ పి.అరుణ్ బాబు వివరిస్తూ జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అభ్యంతరాలను పక్కా గా పరిశీలిస్తూ తప్పులు లేని ఓటరు జాబితా రూప కల్పనకు కృషి చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటి కప్పుడు సమాచారాన్ని అందిస్తూ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండు సార్లు పరిశీలించడం జరిగిందన్నారు. ఫామ్ 6,7,8ల ద్వారా వచ్చిన క్లైమ్‌లను సత్వరమే ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఈనెల 15లోగా ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు.

పురుగుల బెడదతో మొక్కజొన్న రైతుల ఆందోళన

•పంటను నాశనం చేస్తున్న కత్తెర పురుగు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మొక్కజొన్న పంటను కత్తెర పురుగు నిండా ముంచేస్తోంది. మొలక దశ నుంచే తీవ్ర స్థాయిలో దాడి చేస్తోంది. దీని నివారణ రైతులకు ఆర్థికభారంగా మారుతోంది. నిన్న మొన్నటి వరకు తీవ్ర వర్షాభావంతో సగం పంట దెబ్బతింటే ప్రస్తుతం కాస్తోకూస్తో ఉన్న పంటను కత్తెర పురుగు నాశనం చేస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలం లో మొక్కజొన్న సాగువైపు ఆసక్తి చూపుతున్న రైతుల్లో పురుగుదాడి కలకలం రేపుతోంది.ప్రస్తుత ఖరీఫ్‌లో మండల వ్యాప్తంగా దాదాపు 2517 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో పంటకు పట్టిన పురుగులు నాశనమయ్యాయి. మరికొన్ని చోట్ల అనుకున్న స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో బెడద తగ్గలేదు. దీంతో పంటను రాత్రికిరాత్రే పురుగులు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. కత్తెర పురుగు జీవిత కాలం 30 రోజులు. ఇదీ 1,300 నుంచి 2,000 గుడ్లు పెడు తుంది. రాత్రివేళల్లో సుమారు 200 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. పంటను రాత్రికి రాత్రే నాశనం చేయగలదు. గతంలో ప్రభుత్వం కత్తెర పురుగు నివారణ మందును రాయితీపై రూ.150లకే అందించేది. ప్రస్తుతం దీన్ని నిలిపివేసింది. బయట మార్కెట్లో కొనాలంటే ఎకరాకు సుమారు రూ.800 నుంచి రూ.1200 వరకు ఖర్చవుతుంది. దీనిని పిచికారీ చేసేందుకు రూ.600. ఇలా ఎకరానికి పురుగు ఉధృతి ఆధారంగా రెండు నుంచి నాలుగు సార్లు పిచికారీ చేయా ల్సి వస్తోంది. ఒక్కో మొక్కలో పదుల సంఖ్యలో కత్తెర పురుగులు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో రూ.వేలల్లో నష్టం తప్పడం లేదు. వారానికోసారి నివారణ మందులు పిచికారీ చేయా ల్సి వస్తోంది. ఇప్పటికే దుక్కులు, ఎరువులు, విత్తనాలు, కలుపు నివారణ ఇతర ఖర్చులకు ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.20 వేల మధ్యలో పెట్టుబడి పెట్టామని, ప్రస్తుతం కత్తెర పురుగు నివారణకు అధిక మొత్తంలో వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. పంట వేసిన కొద్ది రోజుల్లోనే కత్తెర పురుగు సోకింది. ఎకరా పొలానికి పురుగు నివారణకు రెండుసార్లు మందు పిచికారీ రూ.4 వేలు వెచ్చించి న ఫలితం లేకపోయింది. ఇలా రెండెకరాలకు రూ.8 వేల పెట్టుబడి పురుగు మందులకే ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో ప్రస్తుతం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయాధికారి, వంశీకృష్ణ మాట్లాడుతూ కత్తెర పురుగు తొలిదశలోనే నివారించు కోవాలి. వ్యవసాయాధికారుల సూచనల మేరకు పురుగు మందులు వినియోగించాలి. వర్షాలు ఎక్కువగా ఉంటే పురుగు ఉధృతి తగ్గుతుంన్నారు.

తోటి శ్రమజీవులకు న్యాయం చేయాలి

- రోల్ వెల్ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తుము కుంట పారిశ్రామిక వాడలో గురునానక్ కార్మికులకు బకాయిలుచెల్లించాలని చేస్తున్న నిరసన కార్యక్రమం నేటికీ ఏడవ రోజుకు చేరింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్మిక నాయకులు రవికుమార్, చిన్నప్ప మాట్లాడుతూ కార్మిక చట్టాలను ఉల్లంఘించిన, ఈ యాజమాన్యంపై, ఇదే పారిశ్రామిక వాడలో పలు పరిశ్రమలు ఇదేవిధంగా కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, కార్మిక చట్టాలు ఏ మాత్రం అమలు చేయడం లేదని అన్నారు. వీరికి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని, లేదంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు అబ్రార్ హనుమంత రాయుడు, హరీష్, నాగరాజు, ఇర్ఫాన్, శ్రీరామప్ప, శ్రీనివాసులు, వెంకటా చలం, బాధిత కార్మికులు చాంద్ బాషా, చంద్ర, రమేష్, రామచంద్ర, పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు రిమాండ్ వార్తతో గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర గుడిబండ : మందలపల్లి గ్రామపంచాయతీలోని దీన్నేహోట్టి గ్రామంలోని లేట్ దొడ్డచిత్తప్ప కుమారుడు టీడీపీ కార్యకర్త వట్టేముత్తప్ప తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ వార్త విని గుండెపోటుతో మరణించాడు. ఆదివారం రాత్రి టీవీలో వార్త వీక్షించి పడుకున్నాడు. అదే ఆలోచనతో ఆందోళనకు గురై గుండె ఆగి మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం గుడిబండ తెదేపా మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, సన్నమారప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూతన పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర. గుడిబండ : ఇటీవల ప్రభుత్వం నూతనంగా అందించిన పింఛన్లను వైకాపా నాయకులు మంగళవారం లబ్దిదారులకు అందించారు. కొంకల్లు గ్రామంలో ఇటీవల షుగర్ వ్యాధితో చిన్నప్ప అనే వ్యక్తి ఒక తన ఎడమ కాలును కోల్పోయాడు. ఈ క్రమంలో నూతనంగా మంజూరైన ఫించన్ ను వైకాపా నాయకులు చిన్నప్పకు అందించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సోమశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ శివకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రూపకళ వాలంటీర్లు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు అమడగూరు ఉన్నత పాఠశాల పిడి ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు. వాలీబాల్,త్రో బాల్,కబడ్డీ,లాంగ్ జంప్,షాట్ పుట్ లాంటి క్రీడలు పెట్టారు. ఈ క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఈ ఓ జిలాన్ భాష,2 సంపూర్ణ, యస్.ఐ.వెంకటనారాయణ,ఎంఈఓ-1 జిలాన్ భాష,ఎంఈఓ-2 సంపూర్ణలు హాజరై పర్యవేక్షించారు. ఈ పోటీలను ఎస్. ఐ టాస్ వేసి ప్రారంభించారు. ఆ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీధర్, విజయదేవరెడ్డి, వ్యాయామ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల దిగుబడులపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: రైతులు సాగు చేస్తున్న పంటల దిగుబడులను పెంచేందుకై రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ శశికళ పేర్కొన్నారు. వాటర్ షెడ్ రైతులకు మంగళవారం మండల కేంద్రం లోని చెరువు ఆర్ బికే లో ధనియాన్ చెరువు మరికొమ్మదిన్నె వాటర్ షెడ్ రైతులకు రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పంటల దిగుబడులపై రైతులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త శశికళ మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా తమ వ్యవసాయ భూమిని భూసార పరీక్షలను చేయించుకోవాలన్నారు. అదేవిధంగా తేమ, సంరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, జీవన ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. రైతులు ఏ పంటను ఏ నెలలో సాగు చేస్తే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయో తెలుసుకుని సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త జి.శశికళ పేర్కొన్నారు. పశువైద్యాధికారి బాల నాయక్ మాట్లాడుతూ గొర్రెలు పెంపకం, జెర్సీ ఆవుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గొర్రె పిల్లల పెంపకం వలన పశుకాపురులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని వివరించారు. డా.జి. శశికళ సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జి.శశికళ, నవీన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బంది భాస్కర్, వాటర్ షెడ్ చైర్మన్లు కృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, మరియు వాటర్ షెడ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ కేంద్రంలో మంగళవారం కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పేరిట ప్రత్యేకమైన పూజలు నిర్వహించి అర్చన చేయించి ఆయురారోగ్యాలతో, మనోధైర్యం కల్పించాలని ప్రార్థన చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి సవితమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హుజూరుల్లా ఖాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్‌ను ఖండించారు. హజరత్ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ రహమతుల్లా అలై దర్గా షరీఫ్‌లో చంద్రబాబునాయుడు పేరిట ప్రత్యేకమైన దువా, ప్రార్థనలు చేయించి ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. త్వరగా బెయిల్ మంజూరు కావాలని దువా చేయించారు.

బీసీ సంక్షేమ హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలి

విశాలాంధ్ర- ఓడిసి రూరల్ : ఓడి చెరువు మండలంలోని అల్లాపల్లి పంచాయతీ గౌనిపల్లిలో వుండే బీసీ సంక్షేమ హాస్టల్ పరిశారాల ప్రహరీ గోడ నిర్మించాలని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రామచంద్ర, ఓడి చెరువు మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరికృష్ణ, మంగళవారం భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. హాస్టలుకు ప్రహరీ గోడ లేకపోవడం వలన విష కీటకాలు సంచరిస్తున్నాయన్నారు. దీనివలన పిల్లలకు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉందాన్నారు. హాస్టల్లో భోజనం సదుపాయాల కోసం వచ్చేటువంటి తర్కారి, బియ్యము, గుడ్లు తదితర వస్తువులు తీసుకొని వచ్చే ఆటోలు రావాలంటే కదిరి, హిందూపురం మెయిన్ రోడ్డు నుంచి హాస్టల్ గేటు వరకు రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల వర్షం వస్తే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీసీ మండల కార్యదర్శి మోహన్ బాబు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి తోడ్పడండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తనకల్లు: ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు మండలం లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వైవి కౌసల్య ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న గృహాల లేఔట్లలో త్వరగా నిర్మాణాలు పూర్తి చేయించాలని, నీటి సౌకర్యం, బోర్లువేయించా లని హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్ ను ఆదేశించారు. బొంతలపల్లి గ్రామంలో నీటి ఎద్దడి ఉందని ఎంపీటీసీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని కూడా పరిష్కరిం చాలన్నారు. అసైన్మెంట్ భూ పంపిణీ కార్యక్రమంపై పూర్తి స్థాయికి వచ్చాయని అందులో మూడు గ్రామాల వివరాలు సరిగ్గా లేకపోవడంతో వాటిని పరిశీలి స్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ రమణమ్మ మా గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలు అర్హులైన వారు ఇంకా ఉన్నారని వారికి కూడా పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరగా వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలానికి మంజూరైన 201 నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

- డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్-సాయిబాబా గుడి దగ్గర గల స్పందన హాస్పిటల్ లో ఈనెల 13వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంట వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. సంతానం లేని వారికి ఇదొక చక్కటి అవకాశం అని, మీ ఆశలను, శాస్త్ర విజ్ఞానం, అనుభవం, నైపుణంతో సఫలీకృతం చేయడమే మా లక్ష్యం అని తెలిపారు. ప్రముఖ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్. ప్రియాంక రెడ్డి చే వైద్య చికిత్సలు అందిస్తామని, ఐవిఎఫ్ ప్యాకేజీలపై రూ.25వేలు తగ్గింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సంతానం లేని దంపతులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 949410055,8500858888, 7978113533లకు సంప్రదించ వ చ్చని తెలిపారు.

కడుపు నొప్పి తాళలేక గృహిణి ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని దుర్గా నగర్ లో వెంకటారాముడు భార్య తలారి దుర్గ (40) కడుపునొప్పి తాళలేక సోమవారం అర్ధరాత్రి సమయంలో అందరూ నిద్రిస్తుండగా చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తలారి దుర్గ భర్త వెంకటరాముడు చేపల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి సాయి తేజ, విజయ్ కుమార్ అను ఇంటర్, డిగ్రీ చదువుకునే విద్యార్థులు కూడా ఉన్నారు. గత కొన్ని నెలలుగా తలారి దుర్గాకు కడుపు నొప్పిరావడం, ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకుంటున్నది. ఈ క్రమంలోనే సోమవారం కూడా కడుపునొప్పి రావడంతో వైద్యులు ఇచ్చిన మాత్రను మింగిగా ఉపశమనం పొందింది. తిరిగి అర్ధరాత్రి సమయంలో కడుపునొప్పిరావడంతో ఉరివేసుకుని మృతి చెందింది. తెల్లవారు జామున కుటుంబ సభ్యులు చీరతో వేలాడుతున్న దుర్గాను చూసి కన్నీటిపర్యంతం అయ్యారు. పోలీసుల దర్యాప్తు చేపట్టారు.

కర్ణాటక సంగీతం అభ్యాసన ఎంతో అదృష్టం

- యోగా గురువు గొర్ల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : చిన్నతనంలోనే కర్ణాటక సంగీతాన్ని అభ్యసన చేయడం పునర్జన్మ సుకృతమని, అదృష్టాన్ని ప్రసాదించడం గర్వించదగ్గ విషయమని యోగా గురువు గొర్ల నారాయణరెడ్డి సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్న కుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ఇటీవల సాంస్కృతిక మండలి లో పిఆర్టి వీధి కూచిపూడి కళా కేంద్రం వారి ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ గోవిందు చౌదరి మనవరాలు, అనంతశయన, కీర్తి చౌదరిల కుమార్తె లక్ష్మీ చౌదరి కర్ణాటక సంగీతములోని దేవుని పాటలు, భగవద్గీతలోని పలు పద్యాలను ఆలపించిన వైనం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి ఆ అమ్మాయిని అభినందించారు. ప్రస్తుతం లక్ష్మీ చౌదరి ఐదవ తరగతి చదువుతోందని తల్లిదండ్రులు తెలిపారు. అనంతరం కూచిపూడి కళా కేంద్రం వారు ముఖ్య అతిథులు చేత అవార్డు, జ్ఞాపికతో పాటు ఘనంగా సత్కరించారు.

విద్యార్థినీలు లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థినీలు చదువులో అనుకున్న లక్ష్యము మేరకు ముందుకు వెళితే మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని, దాత చింతా రంగయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణములోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామీణ ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చి చదువుతున్న విద్యార్థినిలు అందరికీ దాత చింతా రంగయ్య సహాయ సహకారములతో ఆర్టీసీ బస్సు పాసులను చేతులమీదుగా అందజేశారు. ఈ ముఖ్యఅతిథిగా దాతతో పాటు డిపో మేనేజర్, కౌన్సిలర్ వెంకటరాముడు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉమాపతి మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలను ఎన్నడూ మరవకుండా, చదువులో ప్రత్యేక శ్రద్ధ కనపరిచి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. విద్యార్థినీలు అందరూ కూడా ఆటోలలో ప్రయాణించి ప్రమాదం కొనితెచ్చుకోవద్దని సురక్షితమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని తెలిపారు. అనంతరం దాత, డిపో మేనేజర్, వార్డ్ కౌన్సిలర్ నీలూరి వెంకట రాముడిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డి, వైవియన్. రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL CIVIL JUDGE & J.M.F.C AT PAVAGADA
O.S NO, 340/2022

EX.NO.34/2022

DH.R: - Laxmi narayanamma
W/O Pathanna, 55 Years,
R/O Volluru, Nagalamadike Hobli,
Pavagada Taluk.
VIS
J.D.R: - 1.V.Jayarama Reddy S/O Late Ramaiaha, Dead by Lrs His
1.(a) Venkatalaxmamma W/O Late V.JayaramaReddy, 65 Years.
1.(b) Deepa D/O LateV.JayaramaReddy, & W/O GangaReddy, 32 Years.
1.(c) Sukanya D/O Late V.JayaramaReddy, 30 Years.
2. PrabhakaraReddy S/O Late V.JayaramaReddy, 35 Years
3. KrishnaReddy S/O LateRamaiaha, 65 Years
IDR.NO. 1 (a) to (c) 2 & 3 Nagalamadike Hobli,All are R/O Volluru,Pavagada Taluk.
IDR.NO. 1(b) Now R/at Reddyvaripalli, Ramagiri Mandalam, Sathya-Sai Dist. (A.P),
IDR.NO. 3 Now R/atPenukonda Taluk,Laxanapally, Roddam Mandalam, Sathy-sai Dist. (A.P).

PAPER PUBLICATION

Where as the above named D.H.R. have filed the above petition against the J.D.R's for execute the sale deed. The J.D.R.No. 1(b) i.e. Deepa D/O Late V.JayaramaReddy, and W/O GangaReddy, 32 Years. And J.D.R.No. 3 i.e. Krishna Reddy S/O Lat Ramaiaha, 65 Years, are hereby appear before the Honourable court in person or by the pleader duely instructed and able to answer all material question relating to the said petition at 11 A.M in the aftornoon on 03-10-2023 take cause notice that in the event of your failure to appear before the Honourable court on that day the petition shall be heard and determined ex-pare.

Given under my hand and seal of the court. This the day of 21st August 2023.

Advo for D.H.R.
Venkateshappa

By order of the court Chief Administrative officer Addl Civil Judge court Pavagada.

అన్నదాన సేవ, దైవ సేవతో సమానం

• శ్రీ వాసవి నారాయణ సేవా సమితి అధ్యక్షులు- ఓవి. ప్రసాద్

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదాన సేవ, దైవ సేవతో సమానమని శ్రీ వాసవి నారాయణ సేవా సమితి- అధ్యక్షులు ఓవి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు 350 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ బండపల్లి రఘునందన్ వారి జ్ఞాపకార్థం భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు బండ్లపల్లి రంగనాథులు గా మేము ఇటువంటి అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం అధ్యక్షుడు ఓవి. ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ శ్రీ వాసవి నారాయణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతినెలా మొదటి వారం సోమవారం ఈ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాతలుగా వ్యవహరించిన భాగ్యలక్ష్మి, కుమారుడు బండ్లపల్లి రంగనాథకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరైంటెంట్ డాక్టర్. నజీర్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిం చుట రోగులకు ఒక వరం లాగా మారిందని అన్నారు. కార్యక్రమంలో కాకుమాని విద్యాసాగర్, శ్రీరామ ప్రసాద్, సుధీర్, చలపతి గర్రె బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - అగళి : ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక రైతులకు విజ్ఞప్తి చేశారు. బాడిగెర గ్రామాలలో ఈ క్రాప్ బుకింగ్ ను పర్యవేక్షించారు. ఈ నెలాఖర్ లోగా పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ మాసం నుంచి రబీ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా రైతులు వెంటనే ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు.

భగవంతుడిని ఏకాగ్రతతో పూజించాలి...

మాతాజీ స్వామిని చంద్ర నంద

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి వ్యక్తి భగవంతుని ఏకాగ్రతతో పూజించితే చక్కటి మనశాంతి ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని కేరళ- ఆనందాశ్రమం- మాతాజీ స్వామిని చంద్రానంద తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాజ్యోతి సర్కిల్లో గల సాంస్కృతిక మండలి లో వివేకానంద యోగా కేంద్ర, ధర్మవరం యోగా అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న భగవద్గీత సాధన శిబిరాన్ని వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ రాష్ట్రంలోని ఆనందాశ్రమంలో గల "మాతాజీ స్వామిని చంద్రా నంద" ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు భగవద్గీతలోని పలు అధ్యాయాల గురించి మాట్లాడుతూ నిత్య జీవితంలో అన్ని సవాలు మధ్య, అన్ని సంఘటనలు, ఇతర వ్యక్తులతో అన్ని పరిస్థితులలో దేనిమీద వ్యామోహరహిత స్థితిలో అంతర్గత శాంతి, ఆనందాన్ని ఎలా పొందాలి? అనే విషయాన్ని తెలిపారు. భగవంతుని తత్వం, ఆత్మ తత్వం, జీవన గమ్యం, గమ్య సాధన విధానాలు కూడా బోధించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో గాజుల సోమేశ్వర్ రెడ్డి, తిరుమలేశు, రామన్న, కట్టా రవి, కరెంటు ఆదినారాయణ, నరసింహులు, ఈశ్వరయ్య, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణంలో పరిషత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కల్లుమడి ఆజాద్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్షపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వాలంటీర్ల సహకారంతో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు, గురించి సెప్టెంబర్ 15 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు అవగాహన కలిస్తారని, అక్టోబర్ 1వ తేదీ నుండి మండల వ్యాప్తంగా హెల్త్ క్యాంపులు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష

పరిపాలన అధికారి అబ్దుల్ నబి, మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము యొక్క ముఖ్య లక్ష్యము అని పరిపాలన అధికారి అబ్దుల్ నబీ, మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 14 సచివాలయాలకు సంబంధించిన ఏఎన్ఎం, వాలంటీర్లు, పంచాయితీ కార్యదర్శులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు చేపట్టారు. అనంతరం అబ్దుల్ నబీ, దిలీప్ కుమార్, దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈనెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 30వ తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇంటింటికి వెళ్లి సర్వే జరిపి, ఆ సర్వేలో ప్రతి ఇంటి యొక్క అనారోగ్యం యొక్క వివరాలను పొందుపరచాలని తెలిపారు. గ్రామాల లోని ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉన్నారు? ఎవరెవరికి సాధారణ జబ్బులు? దీర్ఘకాలిక జబ్బులున్నాయిన్యన విషయాన్ని నమోదు చేసుకొని, కేటాయించిన యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సర్వే గడువులో యాప్లో కేటా యించిన ప్రకారం సాధారణ జబ్బులకు, దీర్ఘగాలిక జబ్బు లకు ఒక ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి అనారోగ్యం లేకుండా చేయ డమే ముఖ్య లక్షం అన్నారు. అత్యవసర దీర్ఘకాలిక వ్యాధు లకు ఆరోగ్యశ్రీకి వర్తించే ఆసుపత్రులకు రెఫర్ చేస్తామ న్నారు. ఈ సర్వే వల్ల ప్రతి గ్రామంలో ఎలావంటి వ్యాధు లకు ప్రజలు గురవుతున్నారు? ఎలాంటి వైద్య చికిత్సలు అందించాలి? అవసరమైతే ఆపరేషన్ చేయాలా? అన్న వాటిని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, 14 సచివాలయాలలోని ఏఎన్ఎంలు, వాలంటీర్లు పాల్గొన్నారు.